టెక్కలి : నిర్మానుష్యంగా మారిన అంబేద్కర్ కూడలి

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో సత్తా

- ఫలితాల్లో మెరిసిన జిల్లా విద్యార్థులు
- హర్షవర్ధన్‌కు ఒబిసి కేటగిరీలో 22వ ర్యాంకు
- సనపల అనిరుధ్‌కు 42వ ర్యాంకు
- శ్రీకర్ నిహాల్‌కు 173వ ర్యాంకు

ప్రజాశక్తి - ఆమదాలవలస, పలాస, నందిగాం, శ్రీకాకుళం అర్బన్, పొందూరు

జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఆమదాలవలస మున్సిపాల్టీలోని లక్ష్ముడుపేటకు చెందిన ఎం.వి.వి హర్షవర్ధన్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 131వ ర్యాంకును, ఒబిసి కేటగిరీలో 22వ ర్యాంకును సాధించాడు. హర్షవర్ధన్ ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు విశాఖపట్నంలో నారాయణ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించాడు. తల్లిదండ్రులు మెండ శ్యామలరావు, విమల కుమారి ఇరువురూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ముంబై ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపాడు.

హర్షవర్ధన్

అనిరుధ్

శ్రీకర్ నిహాల్

శ్రీకర్ నిహాల్‌కు 173వ ర్యాంకు

పలాసకు చెందిన వైశ్యరాజు శ్రీకర్ నిహాల్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 173వ ర్యాంకు సాధించాడు. ఇటీవల విడుదలైన ఎపి ఇఏపి సెట్‌లో జనరల్ కేటగిరీలో 140.69 మార్కులు సాధించి 93వ ర్యాంకు సాధించగా, తెలంగాణ ఎంసెట్‌లో ఓపెన్ కేటగిరీలో 40వ ర్యాంకు సాధించాడు. జెఇఇ మెయిన్స్‌లో 99.97 శాతం మార్కులు సాధించి జాతీయ స్థాయిలో 323 ర్యాంకు సాధించాడు. శ్రీకర్ పదో తరగతి విశాఖ శ్రీచైతన్య స్కూల్‌లో, ఇంటర్ విజయవాడ శ్రీచైతన్య కళాశాలలో చదివాడు. తండ్రి వి.ఎన్.ఎన్ రాజు వ్యాపారి కాగా, తల్లి మాధవి గృహిణి.

అనిరుధ్‌కు 274వ ర్యాంకు

నందిగాం మండలం దిమ్మిలాడకు చెందిన సనపల అనిరుధ్ 274వ ర్యాంకు సాధించాడు. ఒబిసి కేటగిరీలో 42వ ర్యాంకు సాధించాడు. అనిరుధ్ తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించగా, ఎపి ఇఏపిసెట్‌లో 59వ ర్యాంకు సాధించాడు. తండ్రి ఖగేశ్వరరావు విశాఖ నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ ఎస్ఐగా పనిచేస్తున్నారు. తల్లి ఝాన్సీ గృహిణి. ముంబై ఐఐటిలో చేరడమే లక్ష్యమని అనిరుధ్ తెలిపాడు.

నారాయణలో...

విశాఖపట్నం నారాయణ కళాశాలలో చదివిన పలాసకు చెందిన విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో సత్తా చాటారు. పలాసకు చెందిన శాసనపురి అఖిల్ జాతీయస్థాయిలో 5089 ర్యాంకు సాధించగా, ఇడబ్ల్యుఎస్ కేటగిరీలో 596 ర్యాంకు సాధించాడు. కాశీబుగ్గ శ్రీనివాస్‌నగర్‌కు చెందిన గుంట సంతోష్ భార్గవ్ ఓపెన్ కేటగిరీలో 3597 ర్యాంకు, ఒబిసి కేటగిరీలో 660వ ర్యాంకు సాధించాడు. సిద్దార్థ ప్రదాన్ 5347 ర్యాంకు, ఒబిసి కేటగిరీలో 1044 ర్యాంకు సాధించాడు. సాయిసంకేత్ 6267, ఒబిసిలో 1287 ర్యాంకు సాధించాడు. బూరె సిద్దార్థ్ 6826, ఒబిసిలో 1444 ర్యాంకు సాధించాడు.

శ్రీచైతన్యలో...

శ్రీకాకుళానికి చెందిన సుంకర రోహిత్ జాతీయ స్థాయిలో 4,791 ర్యాంకు సాధించాడు. బత్తుల వెంకటసాయి మౌళిక్ 10,965 ర్యాంకు సాధించగా, ఇబిసి కోటాలో 1503వ ర్యాంకు దక్కింది. ఎన్.గాయత్రి 13,061 ర్యాంకు సాధించగా, ఒబిసి కేటగిరీలో 3129వ ర్యాంకు దక్కించుకుంది. వడ్డాది సంప్రీత్ 14,465వ ర్యాంకు సాధించగా, ఇబిసి కోటాలో 2099వ ర్యాంకు దక్కించుకున్నాడు. దేవాంశ్ నాయక్‌కు జాతీయస్థాయిలో 15,906, బూరాడ హరిచంద్ర కార్తికేయ 16,004వ ర్యాంకు, కె.బి భార్గవ్ 22,705వ ర్యాంకు సాధించాడు. ఎస్‌సి కేటగిరిలో రాణా దేవన్‌కుమార్ 2,322, రాకోటి హేమంత్‌దత్ 3,733, అమిత్ తేజేశ్వరి 4527, బొడ్డేపల్లి అనిత 4749, ఒబిసి కేటగిరిలో తంగి రుద్ర నారాయణ 7,476వ ర్యాంకులను సాధించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల ఎజిఎం పి.నర్సునాయుడు తెలిపారు.

సంచాన అజయ్‌కుమార్ ఓపెన్ కేటగిరీలో 6,429, దంతంశెట్టి షిర్డీనాథ్ 7,160, గుంట సంతోష్ భార్గవ్ 3,597, పాడి పార్థీవ నాయుడు 3,610, వంజరాపు రమ్యశ్రీ 9,982, మెండ వెంకట హర్షవర్ధన్ 131, హనుమంతు నితిన్ 477, యానాది భరత్ 1142, వడ్డిపల్లి సీతంనాయుడు 4781, ఎన్.సుమంత్ 6,280, ఇజ్జు ఆకాష్ 7,516 ర్యాంకులు సాధించారని నారాయణ కళాశాల డిజిఎం డి.హనుమంతరావు, డీన్ ఆర్.మణికుమార్, ఎజిఎం తిరుపతిరావు తెలిపారు.

పొందూరు మండలం తోలాపికి చెందిన దుంపల హిమకార్తీక ఒబిసి కేటగిరీలో 2,117 ర్యాంకు, జనరల్ విభాగంలో 9,324 ర్యాంకు సాధించింది. విశాఖపట్నం నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది. తండ్రి దుంపల సన్యాసప్పారావు నారాయణ కళాశాలలో సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

నిప్పుల కొలిమి

- మండుతున్న ఎండలు
- 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు
- వడగాడ్పులు, ఉక్కపోతతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - టెక్కలి, ఆమదాలవలస

నైరుతి రుతుపవనాల విస్తరణ మందగించడంతో, జూన్‌లోనూ భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జూన్‌లో సగం రోజులు గడిచినా ఎండలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీక్షణంగా కాస్తోంది. సాయంత్రం ఐదు గంటల వరకు ఎండ తీవ్రత తగ్గడం లేదు. ఉదయం పది గంటలకే రోడ్లపై జన సంచారం తగ్గిపోతోంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి నాలుగు గంటల వరకు రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ వేడి, వడగాడ్పులకు జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం ప్రయాణాలు చేస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచాన పడి ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట కూడా వేడి వాతావరణంతో ఉక్కపోతతో నిద్ర పట్టేందుకు అవస్థలు తప్పడం లేదు.

44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

జిల్లాలోని అన్ని మండలాల్లోనూ 40 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండకు తోడు వడగాడ్పులు వీస్తున్నాయి. ఆదివారం అత్యధికంగా రణస్థలంలో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం, కొత్తూరులో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పాతపట్నంలో 42 డిగ్రీలు నమోదైంది.

ఖరీఫ్‌కు వరి విత్తనాలు సిద్ధం

- ఆర్‌బికెల్లో పంపిణీ ప్రక్రియ ప్రారంభం
- 3.99 లక్షల ఎకరాల్లో వరి సాగు
- వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులను అన్నివిధాలుగా సన్నద్ధం చేస్తున్నట్లు వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ తెలిపారు. సాగుకు అవసరమైన విత్తనాలను రైతుభరోసా కేంద్రాల్లో ఇప్పటికే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో అన్నిరకాల పంటలు కలిపి 4,37,165 ఎకరాల్లో వేసేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. అందులో 3,98,750 ఎకరాల్లో వరి పంట సాగవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి పలు అంశాలపై 'ప్రజాశక్తి' ముఖాముఖిలో వెల్లడించారు.



ఖరీఫ్ సాగుకు రైతులను ఏవిధంగా సన్నద్ధం చేస్తున్నారు?

ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. రైతులకు అవసరమైన అన్నిరకాల విత్తనాలను రైతుభరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాం. ఇప్పటికే విత్తనాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. ఎరువులను కూడా రైతుభరోసా కేంద్రాల్లోనే అందిస్తున్నాం. రైతులకు సాగులో అవసరమైన సలహాలు, సూచనలు, మెళకువలను వ్యవసాయ శాఖ అధికారులు, సహాయకులు అందిస్తున్నారు.

విత్తనాల సరఫరా ఏమేరకు చేపట్టారు?

ప్రస్తుత ఖరీఫ్‌కు అన్నిరకాల విత్తనాలు 37 వేల క్వింటాళ్లు అవసరం ఉంటుందని భావించి విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సిద్ధం చేశాం. 35 వేల క్వింటాళ్లకు రాయితీ ఇస్తున్నాం. ఐదు గిరిజన సబ్‌ప్లాన్ మండలాల్లో 2,200 క్వింటాళ్ల విత్తనాలు 90 శాతం రాయితీపై అందించేందుకు ఆర్‌బికెల్లో సిద్ధం చేశాం. రైతుల అవసరాలకు తగ్గట్లుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

ఖరీఫ్ పంటల కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో అన్నిరకాల పంటలు కలిపి 4,37,165 ఎకరాల్లో వేసేలా ప్రణాళికను సిద్ధం చేశాం. అందులో 3,98,750 ఎకరాల్లో వరి పంట సాగవుతుందని అంచనా. జొన్న, మొక్కజొన్న, సజ్జలు, రాగులు తదితర తృణ ధాన్యాలు 26,685 ఎకరాల్లో సాగవుతాయి. వీటిలో సజ్జలు 165 ఎకరాలు, మొక్కజొన్న 26,375 ఎకరాలు, రాగులు 145 ఎకరాల్లో సాగు చేసే అవకాశముంది. ఈ సీజన్‌లో 860 ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగు లక్ష్యంగా నిర్దేశించడమైంది. వీటిలో కందులు 335 ఎకరాలు, పెసలు 252.5 ఎకరాలు, మినుములు 272.5 ఎకరాల్లో వేయనున్నారు. నూనెగింజలు 1430 ఎకరాల మేర సాగయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. వీటిలో వేరుశనగ 1332.5 ఎకరాలు, నువ్వులు 97.5 ఎకరాల్లో సాగు చేయొచ్చని అంచనా. పత్తి 4,620 ఎకరాలు, గోగు పంట 257.5 ఎకరాలు, చెరుకు 4,550 ఎకరాల్లో వేయనున్నారు. మిరప పది ఎకరాలు, ఉల్లి 2.5 ఎకరాలు, పసుపు 60 ఎకరాల్లో సాగు చేయనున్నారు.

కూరగాయలు, ఉద్యాన పంటల సాగు ఏమేరకు ఉండనుంది?

కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కలిపి ఈ ఏడాది 1,38,240 ఎకరాల్లో సాగు చేయొచ్చని అంచనా వేస్తున్నాం. వీటిలో టమోటా 250 ఎకరాలు, కూరగాయలు 1862.5 ఎకరాలు, ఇతర పశుగ్రాస పంటలు 75 ఎకరాల్లో రైతులు వేయనున్నారు. ఇవికాకుండా కొబ్బరి, టేకు తదితర పంటలు 1,36,052.5 ఎకరాల్లో సాగవుతుంది.

గతేడాది ఎరువులకు సంబంధించి రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది ఎరువుల లభ్యత ఎలా ఉండనుంది?

జిల్లాలో ఈఏడాది 10,063 మెట్రిక్ టన్నుల యూరియా, 2,999 మెట్రిక్ టన్నుల డిఎపి, 1835 మెట్రిక్ టన్నుల కాంప్లెక్సు ఎరువులు, 398 మెట్రిక్ టన్నుల సూపర్‌ఫాస్పేట్, 950 మెట్రిక్ టన్నుల పొటాష్ సిద్ధంగా ఉన్నాయి. డీలర్ల వద్ద అదనంగా 16,245 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉండనున్నాయి. నానో యూరియా 1554 లీటర్లు రైతుభరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంది. రైతుభరోసా కేంద్రాలతో పాటు ప్రాథమిక సహకార సంఘాలు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖల పరిధిలో రైతులకు ఎరువులను అందించనున్నాం. ఎరువుల కొరత అనే ప్రసక్తే ఉండదు.

ఎరువుల వాడకంలో రైతులకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామ, మండలస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎరువుల వాడకంపై తగిన సూచనలు చేస్తున్నారు.

ఎంఇఒ-1లను యథాతథంగా కొనసాగించాలి

ఫ్యాప్టో ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రస్తుతం పనిచేస్తున్న మండల విద్యాశాఖాధికారులు (ఎంఇఒ)ను యథాతథంగా కొనసాగించాలని ఫ్యాప్టో నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎంఇఒ-2 కౌన్సెలింగ్ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.మదన్ మోహన్ మాట్లాడుతూ 1998 నుంచి ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించడానికి ఉపాధ్యాయ సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించినా, విద్యాశాఖ అందుకు భిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు. గత నెల ఐదో తేదీన ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ అధికారులు నిర్వహించిన సమావేశంలో ఎంఇఒ-2 పోస్టులు అన్నీ జిల్లా పరిషత్ వారికి కేటాయిస్తామని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఇఒ-1 పోస్టుల్లో మాత్రమే ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఇఒలు అందరినీ యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.అప్పలరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొందూరు అప్పారావు, ఎస్.కిషోర్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, ఇతర సంఘాల నాయకులు టి.చలపతిరావు, దాలినాయుడు, పి.రామారావు, గోవిందరాజులు, రామ్మోహన్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

28 మండలాల్లో ఎంఇఒ-2 పోస్టుల భర్తీ

శ్రీకాకుళం అర్బన్ : ఎంఇఒ-2 పోస్టుల భర్తీకి నగరంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య ఆధ్వర్యాన నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఇచ్ఛాపురం, కవిటి మినహా మిగిలిన 28 మండలాల్లో భర్తీ చేశారు. నిర్దేశించిన అర్హతలను బట్టి పారదర్శకంగా నియామకాలు చేపట్టినట్లు డిఇఒ తెలిపారు. ప్రస్తుతం ఎంఇఒ-1 పోస్టుల్లో ఎల్ఎన్‌పేట మినహా మిగిలిన చోట్ల పనిచేస్తున్నారని చెప్పారు. ఖాళీల భర్తీకి ఉన్నతాధికారుల అనుమతి కోరనున్నట్లు తెలిపారు.

పూరీ రథయాత్రకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

శ్రీకాకుళం : పూరీ జగన్నాథుని రథయాత్ర సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రజా రవాణా అధికారి టి.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న రాత్రి 8 గంటలకు శ్రీకాకుళం కాంప్లెక్స్ నుంచి బస్సు బయలుదేరి 20న ఉదయం ఆరు గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుందని తెలిపారు. అక్కడ లింగరాజు ఆలయం, పది గంటలకు కోణార్క్ సూర్య దేవాలయ సందర్శన చేయనున్నట్లు పేర్కొన్నారు. 4 గంటలకు పూరీ చేరుకుంటుందని, రథయాత్ర అనంతరం రాత్రి 9 గంటలకు బయలుదేరి 21న శ్రీకాకుళం కాంప్లెక్స్‌కు చేరుకుంటుందని వివరించారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికునికి రూ.2,200 ఛార్జీగా నిర్ణయించినట్లు తెలిపారు.

ఇంజినీర్లపై కక్షసాధింపు తగదు

శ్రీకాకుళం అర్బన్ : ఇంజినీర్లపై కక్షసాధింపు తగదని డిప్లమో ఇంజినీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.రవీంద్ర, బి.రత్నప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిప్లమో ఇంజినీర్ల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్‌డిఎఫ్, ఎన్‌ఆర్ఇజిఎస్, ఎస్‌డిపి గ్రాంటులతో చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందని తనిఖీలు చేపట్టారని చెప్పారు. తాజాగా 40 మంది ఇంజినీర్లపై ప్రభుత్వం చర్యలకు సిద్ధపడిందని, దీనివల్ల ఇంజినీర్ల మనోధైర్యం దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులు చేస్తే అటువంటి ఇంజినీర్లపై చర్యలు సరికాదన్నారు. సంఘ జిల్లా అధ్యక్షులు కె.సిహెచ్ మహంతి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్లు, జెటిఒ, ఎఇ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి గతేడాది ఉత్తర్వులు ఇచ్చినా, ఇంతవరకు భర్తీ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇంజినీర్లకు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎన్‌ఆర్ఇజిఎలో టెక్నికల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి 16 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, వారికి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘ రాష్ట్ర నాయకులను సత్కరించారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎ పోలినాయుడు, సలహాదారు పల్లి నర్సింహులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రునాయుడు, బి.కృష్ణారావు, ఎస్.సత్యనారాయణ, పి.నిత్యానందం, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులను సత్కరిస్తున్న డిప్లమో ఇంజినీర్లు

25న ప్రజాప్రతినిధులకు సత్కారం

ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు సాయిరాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపిన ప్రజాప్రతినిధులను గౌరవించడం మంచి సంప్రదాయమని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 25వ తేదీన నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ప్రజాప్రతినిధులను సత్కరించనున్నట్లు తెలిపారు. నగరంలోని ఎన్‌జిఒ హోంలో సత్కార సభ సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమను రెగ్యులర్ చేయాలంటూ కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఎట్టకేలకు ఫలితం దక్కిందన్నారు. ప్రజాప్రతినిధుల సత్కార సభకు తనవంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారు. ఎటువంటి పొరపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కమిటీలను వేసుకుని కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కాంట్రాక్టు ఉద్యోగుల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతు సాయిరాం

ఎంహెచ్ జీవితం అనుసరణీయం

ఎచ్చెర్ల : ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకులు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కీర్తిశేషులు మోటూరు హనుమంతరావు జీవితం అనుసరణీయమని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు అన్నారు. మండలంలోని కుశాలపురంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో డెస్క్ ఇన్‌ఛార్జి జి.లక్ష్మణరావు అధ్యక్షతన ఎంహెచ్ 22వ వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. తొలుత ఎంహెచ్ చిత్రపటానికి సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపాదకునిగా, ఉద్యమకారునిగా, రాజకీయవేత్తగా, మేధావిగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఎంహెచ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. ప్రజాప్రతినిధిగా, సంపాదకునిగా ఏకకాలంలో రెండింటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని చెప్పారు. ప్రజాశక్తి పత్రికకు పునాది వేసి నిలదొక్కుకునేందుకు ఎంహెచ్ చేసిన తెగువను సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రజాశక్తి సంపాదక బాధ్యతల్లోనూ మోటూరు విశేష కృషి చేసి సవ్యసాచి అనిపించుకున్నారని తెలిపారు. మోటూరు ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సభకు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎ.సోమశేఖర్ ఆహ్వానం పలకగా, రూరల్ డివిజన్ ఆర్గనైజర్ ఆర్.ప్రకాశరావు వందన సమర్పణ చేశారు. సభలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంహెచ్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ఉద్యోగులు

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA. I.A.6/2022 in O.S.113/2014

Between:
B. Santi and another. ......Plaintiff
And:
B. Krishna Rao
And others. .....Defendants.

NOTICE

R.6: Battini Varalaxmi alias Sarojinamma, Wo Krishna Rao (Late) aged 62 years, house-hold duties, resident of Chinna Vanka village, Vajrapukotturu Mandal, Srikakulam Dist.

Please take notice that the plaintiffs-petitioners filed a petition under Order-22, Rule-4 C.P.C. against you and it stands posted for your appearance to **20-06-2023 at 10-30 A.M.** in the above court, appear either lin person or through your Advocate on that day, failing which the matter will be decided as per law.

K.S.PRASAD BABU,
Advocate, Sompeta.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA I.A.5/2022 in I.A.305/2016 in O.S.62/2012

Between:
B. Nagaraju
And others. ......Petitioners.
And:
B. Nagayya
And others. ....Respondents.

NOTICE

R.15: B. Krishnaveni, w/o late Nagaraju, aged 50 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

R. 16: B. Dhanalaxmi, d/o late Nagaraju, Aged 32 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

Please take notice that the petitioner filed a petition under Order-22, Rule-4 C.P.C. against you all, and it stands posted to **20-06-2023 at 10-30 A.M.** in the above court for your appearance. You appear either in person through your Advocate, failing which the matter will be decided as per law.

K.S.PRASAD BABU,
Advocate, Sompeta.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA I.A.6/2022 in I.A.305/2016 in O.S.62/2012

Between:
B. Nagaraju
And others. .....Petitioners.
And:
B. Nagayya
And others. .....Respondents.

NOTICE

R.15: B. Krishnaveni, w/o late Nagaraju, aged 50 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

R. 16: B. Dhanalaxmi, d/o late Nagaraju, Aged 32 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

Please take notice that the petitioner filed a petition under Order-22, Rule-9 C.P.C. against you all, and it stands posted to **20-06-2023 at 10-30 A.M.** in the above court for your appearance. You appear either in person or through your Advocate, failing which the matter will be decided as per law.

K.S.PRASAD BABU,
Advocate, Sompeta.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA I.A.7/2022 in I.A.305/2016 in O.S.62/2012

Between:
B. Nagaraju
And others. ......Petitioners.
And:
B. Nagayya
And others. .....Respondents.

NOTICE

R.15: B. Krishnaveni, w/o late Nagaraju, aged 50 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

R.16: B. Dhanalaxmi, d/o late Nagaraju, Aged 32 years, house-hold duties, resident of Mogalipadu village, Palasa Mandal, Srikakulam Dist.

Please take notice that the petitioner filed a petition under Section-5 of Limitation Act to condone the delay of 1005 days in filing the L.R. petition. If you got any objections, you appear either in person or through your Advocate, on **20-06-2023 at 10-30 A.M.** in the above court, failing which the matter will be decided as per law.

K.S.PRASAD BABU,
Advocate, Sompeta.

ట్రోఫీని అందజేస్తున్న సర్పంచ్ గిరిజ

జిపిపిఎల్ క్రికెట్ విజేత చింతలపోలమ్మ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని గరుడభద్ర పంచాయతీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ కప్ విజేతగా చింతలపోలమ్మ జట్టు నిలిచింది. రెండో స్థానంలో పవర్ హిట్టర్ క్రికెట్ జట్టు నిలిచింది. గరుడభద్ర షైనింగ్ స్టార్ యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల విజేతలకు సర్పంచ్ గూడ గిరిజ షీల్డ్, ట్రోఫీ నగదు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.ఐదు వేలు కెప్టెన్ దినేష్‌కు, రన్నరప్ జట్టుకు రూ.మూడు వేలు నగదు బహుమతిగా అందించారు. మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా విక్కీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని క్రికెట్ జట్లను ఎంపిక చేసి రెండు విడతలుగా టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. యువత చదువులతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే క్రీడా కోటా కింద ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గూడ ఈశ్వరరావు, షైనింగ్ స్టార్ యువజన సంఘం అధ్యక్షుడు వై.సతీష్, మురిపింటి చంద్రశేఖర్, పార్వతి, వై.శ్రీను, ఎస్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

కాంస్య పతకం సాధించిన నితిన్

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో నితిన్‌కు కాంస్యం

ప్రజాశక్తి- పొందూరు

తిరుపతిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 17, 18వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ క్యాడెట్ జూడో పోటీల్లో మండలంలోని తాడివలస ఉన్నత పాఠశాల విద్యార్థి కొత్తకోట నితిన్ కాంస్య పతకం సాధించాడని ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ధవళ పెంటయ్యలు ఆదివారం తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి నితిన్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి కాంస్య పతకం సాధించడంపై జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ ఉమేష్ కుమార్ సింగ్, ఆంధ్రప్రదేశ్ జూడో సంఘం అధ్యక్షులు ఆనం రామకిషోర్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా జూడో సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి పైడి సునీత, జిల్లా జూడో కోచ్ మణికుమార్, తాడివలస సర్పంచ్ తమ్మినేని మణెమ్మ, ఎంపిటిసి సువ్వారి దివ్య, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేటి నుంచి డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

ఆమదాలవలస : 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కానుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎన్.స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విద్యా విధానం 2020ను అనుసరించి బిఎలో పాలిటిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బికాంలో కామర్స్‌తో పాటు ఎకనామిక్స్‌నూ అధ్యయనం చేసే విధానం అమలులో ఉందని అన్నారు. ఈ నెల 19 నుంచి 24 వరకు ఆన్‌లైన్ విధానంలో ఓఎఎండిసి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 26 నుంచి 30 వరకు కళాశాల, గ్రూపును ఎన్నుకోవాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఈ సదుపాయాన్ని కళాశాలలో కల్పిస్తున్నామని, ఈ సదవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ట్స్, కామర్స్‌ల్లో జిల్లాలోనే మెరుగైన విద్యా విధానాన్ని అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వ సంస్థ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని అన్నారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రంలో వైసిపి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళి అన్నారు. బాపట్ల జిల్లా రాజోలులో పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌ను దారికాచి కాళ్లు కట్టేసి పెట్రోల్ పోసి హత్య చేసిన వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డి దుశ్చర్యకు నిరసనగా ఆదివారం పట్టణంలోని టిడిపి నాయకులు రైల్వేస్టేషన్ కూడలి నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో దాడులు, అరాచకాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

పొందూరు : ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

మహిళలకు రాష్ట్రంలో భద్రతలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కార్యదర్శి బోనెల అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి అంబేద్కర్ రాజ్యాంగం నడవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బోర గోవిందరావు, రైతు విభాగం అధ్యక్షుడు బి.వి.రమణమూర్తి, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, మల్లేశ్వరరావు, పి.వి.వి.ప్రసాద్, పివిఎన్ మాస్టారు, గురుగుబెల్లి నాగేశ్వరరావు, గుడ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పొందూరు: విద్యార్థి హత్యకు కారకుడైన వైసిపి నాయకుడిని తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సిహెచ్.రామ్మోహన్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరభాస్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చినరంగా, కె.శాంతారాం, మాజీ సర్పంచ్ ముగడ తవిటినాయుడు, పైడి వాసు పాల్గొన్నారు.

బూర్జ : విద్యార్థి హత్యకు కారకుడైన వైసిపి నాయకుడిని అరెస్టు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు రాలీగా వెళ్లి ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పీరుకట్ల ప్రభాకరరావు, లంక జగన్నాథ నాయుడు, మజ్జి శ్రీరాములునాయుడు, వారాడ రాంబాబు, కడగల కృష్ణ, బూర్జ ఎంపిటిసి చౌక్కర పోలినాయుడు, గోపి మాస్టర్, మామిడి వెంకటప్పలనాయుడు పాల్గొన్నారు.

బూర్జ : ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి జెండా దిమ్మ కూల్చివేత

- గౌతు శివాజీ సమక్షంలో పున:నిర్మాణం
- జెసిబితో తొలగించిన పోలీసులు
- శివాజీ అరెస్టుతో ఉద్రిక్తత

ప్రజాశక్తి- పలాస/మందస

మందస మండలం బాలిగాం గ్రామంలో ఆదివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి జెండా దిమ్మను దుండగులు తొలగింపుతో రాజకీయ వేడి తారా స్థాయికి చేరుకుంది. ధ్వంసం చేసిన స్థానంలో శివాజీ సమక్షంలో పున్ణనిర్మాణం చేపట్టగా, ఆర్అండ్‌బి స్థలంలో ఉందంటూ పోలీసులు జెండాతో పాటు దిమ్మను ప్రొక్లెయినర్‌తో తొలగించడంతో చర్చనీయంగా మారింది. దీంతో టిడిపి నాయకులు భారీ స్థాయిలో చేరుకొని ఆందోళన చేపట్టారు. పోలీసులు గౌతు శివాజీతో పాటు 20 మంది టిడిపి నాయకులను అదుపులో తీసుకొని వ్యాన్‌లో మందస పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శివాజీని తీసుకువెళ్లిన వ్యాన్‌లోనే దీక్ష చేపట్టారు.

శివాజీని వ్యాన్‌లోకి ఎక్కిస్తున్న పోలీసులు

వివరాల్లోకి వెళ్తే... మందస మండలం బాలిగాం ఆర్అండ్‌బి స్థలంలో కొనేళ్లుగా ఏళ్లుగా ఉన్న టిడిపి జెండా, దిమ్మను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనిపై టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భావన దుర్యోధన ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందర్ శివాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు బాలిగాం వెళ్లి దిమ్మ, టిడిపి జెండాను పునరుద్ధరించారు. విషయం తెలుసుకున్న టెక్కలి డిఎస్‌పి భరత్‌చంద్రారెడ్డి, కాశీబుగ్గ రూరల్ సిఐ శంకరరావు, ఎస్‌ఐలు, పోలీసులు భారీగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో పోలీసులు, టిడిటి నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు ఆర్అండ్‌బి స్థలంలో దిమ్మ నిర్మాణం చేశారని అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జెండాతో పాటు దిమ్మను పోలీసులు ప్రొక్లెయినర్‌తో మళ్లీ తొలగించారు. అనంతరం శివాజీతో పాటు 20 మంది టిడిపి నాయకులను బలవంతంగా వ్యాన్‌లో ఎక్కించి మందస పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో మందస పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకుంది. అనంతరం పోలీసులకు వ్యతిరేకంగా టిడిపి నాయకులు నినాదాలు చేశారు. టిడిపి నాయకులను విడిచిపెట్టే వరకు వ్యాన్‌లో ఉంటూ శివాజీ దీక్షకు పూనుకున్నారు. దీంతో టిడిపి నాయకులను పోలీసులు విడుదల చేశారు. బయటకు వచ్చిన నాయకులు వ్యాన్ అద్దాలపై రాళ్లు విసిరి బద్దలు కొట్టారు. పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేష్టలు రోజురోజుకూ మితిమీరిపుతున్నాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ధ్వజమెత్తారు. 30 ఏళ్ల నుంచి టిడిపి జెండా, దిమ్మ బాలిగాం రోడ్డు పక్కనే ఉందని, నాలుగేళ్లగా వాటిని తొలగించేందుకు మంత్రి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, చివరకు వారి అనుచరులతో అర్ధరాత్రి సమయంలో పిరికి పందలా ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మద్దతు ధరతో జీడి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- పలాస/మందస

80 కేజీల జీడి బస్తాకు రూ. 16 వేలకు ప్రభుత్వమే ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మందసలో ఆదివారం జీడి రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి రైతులు మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాపారస్తులు, జీడి రైతులతో సమన్వయం చేసి జీడి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి సంబంధించి పార్టీలు, ప్రజాసంఘాలు, వామపక్షాలు సమన్వయంగా జీడిపిక్కల మద్దతు ధరపై ఉద్యమ చేపట్టినందుకు ముందుకు రావాలని కోరారు. దశాబ్దాల కాలం నుంచి జీడి రైతులకు అన్యాయం జరుగుతున్నా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కార్ల హేమారావు, ముడి మంచి ముకుందరావు, నల్ల హడ్డి, గోర్ల చలసీరావు, దాసరి శ్రీరాములు, టి.త్రిలోచనరావు, మద్దల ధర్మారావు, మట్ట గేశ్వరరావు, కామేశ్వరరావు, గుణవంతు, కె.మాధవరావు పాల్గొన్నారు.

సమావేశమైన జీడి రైతులు

నేటి నుంచి గ్రామసభలు

టెక్కలి రూరల్ : మండలంలో 17 రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యాన ఈ నెల 19 నుంచి 28 తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని ఎఒ గురువుబెల్లి రంగారావు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలోనూ గ్రామసభ నిర్వహించి కౌలు రైతులకు 11 నెలలు గుర్తింపు కార్డులు అందజేస్తామని అన్నారు. భూమి యాజమాని వన్-బి ఇవ్వాలని అన్నారు. ఈ కేవలం సాగు చేసుకోవడానికి 11 నెలలు వర్తిస్తుందని అన్నారు. భూయజమాని ఇచ్చిన ఒప్పంద పత్రం వన్-బి, ఆధార్, సాగుదారుడు రెవెన్యూ అధికారుల వద్ద నమోదు చేసుకొని కౌలు రైతుల గుర్తింపుగా కార్డు పొందాలన్నారు. సిసిఆర్‌సి వల్ల సాగుదారుడు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు, పంట నష్టపరిహారం, పంటల బీమా తదితర ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- సోంపేట

కామేశ్వరరావు (ఫైల్)

మండలంలోని కొర్లాం పంచాయతీ శాంతినగర్‌కు చెందిన రామ్ బుడ్డి కామేశ్వరరావు (34) శనివారం అర్ధరాత్రి ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు బారువ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేశ్వరరావు, భార్య స్వప్న, పాప, ఒక బాబుతో శాంతినగర్ నివాసం ఉంటున్నాడు. తరచూ భార్యాభర్తలు గొడవలు పడుతూ ఉండేవారు. ఇటీవల భార్యతో గొడవ జరగడంతో భార్య, పిల్లలను తీసుకుని తల్లి వద్దకు వెళ్లిపోయింది. అప్పటి నుంచి కామేశ్వరరావు ఒంటరిగా ఉంటూ శనివారం ఇంట్లోని ఫ్యాన్ కొక్కానికి చున్నీతో ఉరి పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం పక్కింట్లో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులు సమాచారం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు. బారువ ఎస్‌ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎండ వేడిమికి బైక్‌లో మంటలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగానే నమోదవుతుంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. పగటి పూట 40 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ప్రభావం వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇదిలా ఉంటే ఆదివారం గరివిడి నుంచి ఓ యువకుడు పల్సర్ బైక్‌పై శ్రీకూర్మం, అరసవల్లి క్షేత్రాలను సందర్శనకు వచ్చారు. తిరిగి ప్రయాణం చేస్తున్న సమయంలో నగరంలోని ఏడు రోడ్ల కూడలి మీదుగా పాత వంతెన వద్దకు చేరుకున్నాడు. ఇంతలో ఎండ వేడికి పల్సర బైక్ పెట్రోల్ ట్యాంకు నుంచి ఒక్కసారి మంటలు చెలరేగాయి. వాహనం నడుపుతున్న యువకుడు వెంటనే బైక్‌ను నిలిపి రోడ్డు పక్కకు వెళ్లిపోయాడు. స్థానికులు స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది శకటంతో అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఎండ వేడి ఎక్కువగా ఉండడంతో పాటు బైకును ఎక్కువ సేపు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే అశోక్

టిడిపి బిసి కమిటీల నియామకం

ప్రజాశక్తి- కవిటి

టిడిపి బిసి సాధికార సమితి నియోజకవర్గస్థాయి కమిటీలను ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో ఆదివారం నియమించారు. ఈ కమిటీలో టిడిపి బిసి సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులుగా మడ్డు రవికుమార్, నాలుగు మండలాల కన్వీనర్లుగా కడియాల వెంకటరావు, కాళ్ల గోపి, బదకల జోగారావు, మున్సిపాలిటీ కన్వీనర్‌గా నర్తు ప్రసాద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు ఇప్పిలి జగదీష్, బిసి సాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి సాలీనా ఢిల్లీ యాదవ్, రాష్ట్ర కో-కన్వీనర్ కొర్రాయి వాసుదేవరావు, పలాస నియోకవర్గ కన్వీనర్ దాసరి తాతారావు, బిసి అధికార ప్రతినిధి లొడగల కామేష్, గుజ్జు తాతయ్య, పత్రి తవిటయ్య, ఇప్పిలి అప్పలస్వామి, మద్ధిలి కామేష్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం అండ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మత్స్యకారులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, మూలపేట పోర్టు పనులు, బుడగట్లపాలెం హార్బరు పనులు చురుగ్గా సాగుతున్నాయని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పెద్దపాడులోని క్యాంపు కార్యాలయంలో శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన కుందువానిపేట మత్స్యకారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వైసిపిలో చేరారు. సమావేశంలో వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి రప్ప దివ్య, సర్పంచ్ సూరాడ సూర్యం, ఎంపిటిసి నక్క శంకర్, కోనాడ నరసింహులు, గంగల్ల ముసలయ్య, బర్రి నూకరాజు, బర్రి లక్ష్మణరావు, సన్యాసిరావు, భూలోకరావు, బర్రి రాములు, లక్ష్మయ్య, చిన్న తాతారావు పాల్గొన్నారు.

మత్స్యకారులతో రెవెన్యూ మంత్రి ధర్మాన

శాస్త్రీయ దృక్పథం అవసరం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కామేశ్వరరావు

ప్రజాశక్తి- టెక్కలి

సమాజంలో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండడమే కాకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ. భాగస్వామ్యం కావాలని కోరారు. వేసవి విజ్ఞాన శిబిరాల ద్వారా చెకుముకి పరీక్షల ద్వారా విద్యార్థుల్లో ఇప్పటికే జనవిజ్ఞాన వేదిక ఆలోచనలను విస్తరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ బాధ్యులు పాలవలస ధర్మారావు, టెక్కలి మండల శాఖ అధ్యక్షులు బొడ్డేపల్లి పాపారావు, మోహనరావు, తమ్మినేని వైకుంఠరావు, విజయకుమార్, రాజకుమారి పాల్గొన్నారు.

ఉద్వేగభరితం... ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ముప్పై ఏళ్ల తర్వాత ఒకే చోట ఆత్మీయంగా కలుసుకున్న స్నేహితులు ఒక్కక్షణం ఉద్వేగభరిత క్షణాలను అనుభవించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతటెక్కలిలో 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేర్వేరు చోట్ల నివాసం ఉంటున్న గురువులను, స్నేహితులను ఒక దగ్గరికి చేర్చి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపిచేష్టలను తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 15 మంది గురువలకు దుశ్శాలువతో కప్పి మెమోంటోలను అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న అపురూపమైన ఆత్మీయ సమ్మేళనాలు ఈ వయసులో తమ మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని సన్మాన గ్రహీతలు అన్నారు. కార్యమ్రంలో నిర్వాహకులు అట్టాడ గోపి, పిన్నింటి జయరాం, కుర్మారావు, గణేష్, అంధవరపు హరి, సునీత లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ఆనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

శిథిలావస్థలో బస్ షెల్టర్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి డిగ్రీ కాలేజ్ సమీపంలో ఉన్న ప్రయాణికుల బస్ షెల్టర్ కూలిందుకు సిద్ధంగా ఉంది. శ్లాబ్ పెచ్చులు ఊడిపోతూ ముక్కలు ముక్కలుగా పడిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవట్లేదని స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులు బస్సు కోసం ఎదురుచూసే షెల్టర్ శిథిలావస్థలికి చేరడంతో అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న బస్ షెల్టర్

'భగత్‌సింగ్' ఆర్థికసాయం

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కర్లెమ్మకు చెందిన పల్లా రాము ఇటీవల గాయపడ్డాడు. దీంతో విశాఖపట్నంలోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో భగత్ సింగ్ ట్రస్టును ఆశ్రయించారు. ట్రస్టు సభ్యులు క్షతగాత్రుడు తండ్రి దానయ్యకు రూ.20 వేలు నగదు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నడిమింటి జగదీష్, చోడవరపు సీతారాం, జామి రాజు పాల్గొన్నారు.

రక్తదానాన్ని ప్రారంభిస్తున్న గొండు శంకర్

200 మంది రక్తదానం

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని మున్సిపల్ మైదానం ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌ను కట్ చేసి అభిమానులకు అందజేశారు. ఇందులో భాగంగా 200 మంది ఆయన అభిమానులు రక్తదానం చేశారు. అలాగే పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు పడుతున్న కష్టాలను అవగాహన చేసుకునేందుకు, వారి కన్నీళ్లను తుడిచేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు.

ఘనంగా ఫాదర్స్ డే

పొందూరు: మండలంలోని లోలుగు ఉపహార్ స్వచ్ఛంద సంస్థలో ఆదివారం ఫాదర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఏరియా మేనేజర్ బి.ఎం.పాల్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఏసుదాసు, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ లోపింటి అప్పారావు, సిబ్బంది ఉగాది, శ్రీను, స్వాతి, మాలతి పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న పాల్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- పోలాకి

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని అంపలాం పంచాయతీలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అమలు తదితర అంశాలను అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం నుంచి పథకాలు అందడంలో ఏవైనా సమస్యలుంటే తెలియచేయాలని కోరారు. అంపలాంకు చెందిన వైసిపి నాయకులు పోతల రామప్పడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి వై.ధర్మారావు, ఎంపిటిసి ప్రతినిధి మూర్తి, వైసిపి నాయకులు ఆర్.త్రినాథరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ఎంఇఒ-2గా చిన్నారావు

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి ఎంఇఒ-2గా దాసుపురం చిన్నారావు ఆదివారం నియామకమయ్యారు. మండలంలోని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ... బదిలీ అయ్యారు. ఉద్యోగోన్నతుల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో చిన్నారావు నియామకమయ్యారు. ప్రస్తుతం ఒకటో ఎంఇఒగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు రెండో ఎంఇఒగా చిన్నారావు నియామకంపై హెచ్‌ఎంలు, చిలుకు కృష్ణారావు, హరిబాబు అభినందించారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి సురేష్

200 మందికి వైద్య పరీక్షలు

ఆమదాలవలస : మండలంలోని తోటాడలో శ్రీకాకుళం నగరానికి చెందిన సన్‌రైజ్ ఆస్పత్రికి చెందిన వైద్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ 200 మందికి ఆదివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కువగా మంచినీరు, కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తీసుకోవాలన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయట ఎండలలో తిరగరాదని అన్నారు. గొడుగు, టోపీని ధరించి బయటకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి 200 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ ప్రతినిధి బి.జయరాం, సన్‌రైజ్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని సరఫరా చేస్తున్న టిడిపి నాయకులు

తాగునీరు సరఫరా

ప్రజాశక్తి- కంచిలి

మండల కేంద్రంలోని బలియాపట్టుగా కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారంతో స్పందించిన ఎమ్మెల్యే బెందాళం అశోక్ ట్యాంకర్ల ద్వారా ఆదివారం నీటి సరఫరా చేపట్టారు. టిడిపి ప్రధాన కార్యదర్శి మాదిరి రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ పూనా రవికుమార్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. కాలనీ వీధుల్లో మహిళలకు సరిపడినంత నీటిని అందించారు. సమస్యపై స్పందించిన నాయకులను కాలనీ వాసులు అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బంగారు కురయ్య, మద్దిల ఆనందరావు, బొడ్డ హరిబాబు పాల్గొన్నారు.

వాహనాలను ఆవిష్కరిస్తున్న విశ్వేశ్వరరావు

మార్కెట్లోకి ప్యాషన్ ప్లస్ కొత్త మోడల్

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక నివగాం రోడ్డులోని సాయికృష్ణ హీరో షో రూమ్‌కు కొత్త మోడల్ ప్యాషన్ ప్లస్ ద్విచక్రవాహనాలు అందుబాటులోకి వచ్చాయని యాజమాని విశ్వేశ్వరరావు ఆదివారం తెలిపారు. దీని ధర రూ.98,500 అని చెప్పారు. వినియోగదారులు షోరూమ్‌ను సంప్రదించాలని కోరారు. ఈ వాహనాలు మూడు రోజుల నుంచి అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ వాహనాలను ఫైనాన్స్‌లో కూడా అందజేస్తామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

టెక్కలి : ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో ఉద్యోగం పొందాలనుకునే వారికి కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరం ఉందని సమతా సైనిక్ దళ్ జిల్లా కన్వీనర్ చల్లా రామారావు అన్నారు. స్థానిక వైఎస్ఇఎస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పిలక చంటి ఆధ్వర్యాన విద్యార్థులకు ఆదివారం టైపింగ్, తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో సీపాన కామాక్షి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమెకు రూ.పది వేలు చెక్కుతో పాటు షీల్డ్‌ని రామారావు అందజేశారు. సెమినార్ పోటీల్లో విజేతగా నిలిచిన బమ్మిడి కవిత, యర్ర నవదీప్‌లకు షీల్డులను అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కంప్యూటర్ ఆవశ్యకత పెరుగుతుందన్నారు. సంస్థ కో-డైరెక్టర్ బి.దివ్య, సిబ్బంది కె.ఝాన్సీ, ధాత్రి, వి.వేణిశ్రీ, సిహెచ్.హేమాంజలి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

రణస్థలం :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న వీధికి ఎన్నో ఏళ్ల నుంచి మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలను వివరించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి వీధికి సిమెంట్ రోడ్, కాలువ వేసి మౌలిక సదుపాయాలు కల్పించారు. దీంతో ఇన్నాళ్ల కల నెరవేరడంతో ఎమ్మెల్యేకు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్‌కు, సర్పంచ్ భవిరి రమణకు వీధి వాసులు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. కాలువ, రోడ్డు రావడానికి ఎంతగానో కృషి చేసిన పిన్నింటి సత్యంనాయుడు, పచ్చిగుళ్ల సాయిరాంకు అభినందనలు తెలిపారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

వీరఘట్టం : మండలంలోని యు.వెంకంపేటలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎటువంటి రక్షణ కవచాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు భయమందోళన చెందుతున్నారు.

పవన్ కళ్యాణ్ పొలిటికల్ కమెడియన్

వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవి

మాట్లాడుతున్న చింతాడ రవి

ఆమదాలవలస : పవన్ కళ్యాణ్ సినిమా రంగంలో హీరో అని, నిజజీవితంలో పొలిటికల్ కమెడియన్ అని, ఎప్పటికీ నాయకుడు కాలేడని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 2013 నుంచి ఇప్పటివరకు తన రాజకీయమంతా ప్యాకేజీల చుట్టే తిరిగిందని, ప్రజలపై చిత్తశుద్ధి, నిబద్ధత లేనివాడు ఏనాడు రాజకీయంగా ఎదగలేడని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు గంప గుత్తగా ఓట్లను వేయించిందన్నారు. షూటింగ్ విరామ సమయంలో వారాహి యాత్ర చేస్తూ రోజుకో మాట మాట్లాడుతున్నాడని, పార్టీని ముందుకు తీసుకువెళ్లే దమ్ము లేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొప్పల ఈశ్వరరావు, పుచ్చ రాజారావు, గురుగుబెల్లి భాస్కరరావు, చింతాడ రాఘవేంద్ర, పేడాడ సంతోష్ పాల్గొన్నారు.

నేటి నుంచి తాగునీరు సరఫరా

నరసన్నపేట : స్థానిక మారుతినగర్‌లో తాగునీటి కుళాయి పనులు వేగవంతం చేయాలని సర్పంచ్ బి.శంకర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు చేపడుతున్న పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా మరుతీనగర్ వీధులకు సంబంధించిన కుళాయి నీటి మోటారు మోటారు పాడైందన్నారు. పాడైపోయిందన్నారు. ఎండ తీవ్రత గ్రహించి పంచాయతీ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని అన్నారు. ఇటీవలా కుళాయి పనుల కారణంగా అక్కడక్కడా పైపులైన్ మరమ్మతులకు గురైందన్నారు. శనివారం విజయనగరం నుంచి నూతన మోటార్ తీసుకువచ్చి అమర్చే పనులు చేపట్టామని తెలిపారు. సోమవారం నుంచి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈయన వెంట వార్డు మెంబరు శ్రీరఘుపాత్రుని శ్రీధర్, వాటర్ సెక్షన్ సిబ్బంది ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ శంకర్

కిడ్నీ బాధితునికి అండ

నగదు అందిస్తున్న సభ్యులు

కవిటి : మండలంలోని పెద్దఎర్ర గోవిందపుట్టుగాకు చెందిన కిడ్నీ బాధితురాలు కన్ను కురుమికి మండలానికి చెందిన జైహింద్ సేవా ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామానికి చేరుకున్న సభ్యులు తక్షణ సహాయంగా బాధితురాలు కురుమికి ఆదివారం రూ.6వేలు అందించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ వృద్ధురాలైన తల్లితో ఉంటున్న కురుమి పరిస్థితి దయనీయంగా ఉందని, దాతలు ఉదారంగా స్పందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జైహింద్ సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జ్ఞాపికను స్వీకరిస్తున్న సీనియర్ ఐఎఎస్‌లు

అరసవల్లి సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆదివారం సందర్శించారు. సెంట్రల్ మైన్స్ జాయింట్ డైరెక్టర్ కెంబూరు ఇందుధరరావు, స్టేట్ ఫైనాన్స్ నోడల్ ఆఫీసర్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ ప్రియాంక నహినే దంపతులు అరసవల్లికి విచ్చేశారు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఆలయంలో స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం వారికి ఆలయ ప్రాంగణంలోని అనివేటి మండపంలో శేష వస్త్రాలను కప్పి జ్ఞాపికను అందజేశారు.

జంగిల్ క్లియరెన్స్‌తో ప్రమాదాల నివారణ

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రత్నం బాలరాజు

వజ్రపుకొత్తూరు : జంగిల్ క్లియరెన్స్‌తో ప్రమాదాలను నివారించవచ్చని అమలపాడు సర్పంచ్ దున్న రత్నం బాలరాజు అన్నారు. మండలంలోని ఉద్దానం నరిసింగబల్లి నుంచి ఉద్దనం రామకృష్ణాపురం వరకు మూడు కిలోమీటర్లు రహదారి రెండు వైపులా జంగిల్ క్లియరెన్స్ పనులను ఆదివారం పరిశీలించారు. రహదారి పైకి చెట్లు కొమ్మలు రావడంతో బస్ వచ్చే సమయంలో ప్రయాణికులు, వాహన చోదకులు పలు అవస్థలకు గురవుతుండేవారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టామని అన్నారు.

గ్రంథాలయంలో చదువుతున్న పిల్లలు

గ్రంథాలయంలో 'చదవడం మా కిష్టం'

రణస్థలం :శాఖాగ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి మాట్లాడుతూ చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు నచ్చిన కథల పుస్తకాలను, దినపత్రికలను, దేశ నాయకుల చరిత్రలను చదివించారు. ప్రతి విద్యార్థీ కథలు, పుస్తకాలు చదవడం వల్ల మంచి నడవడిక, మంచి జ్ఞానం, పోటీతత్వాన్ని పొందుతారని అన్నారు. విద్యార్థి దశనుంచే గ్రంథాలయాన్ని వినియోగించుకొని భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకుంటారని అన్నారు.

వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీతంపేట : మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతంపేట మండల కేంద్రంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, వంట కార్మికులకు గ్యాస్, వంట పాత్రలు ఇవ్వాలని, అన్ని స్కూళ్లలో వంట షెడ్లు నిర్మాణం చేపట్టాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. స్థానిక యూనియన్ నాయకులు ,మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం మండలం అధ్యక్ష కార్యదర్శి ఎస్. రొయ్యబారి, కె.ఉష, ఎస్. మల్లిక, వసంత కుమారి, కె.శ్రీనివాసరావు, నిమ్మక సింహాచలం, ఎస్.నాగరాజు, మండల నాయకులు ఎస్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసినా పూర్తి కాని పనులు

- **నత్తనడకన నాడు -నేడు**
- **అసౌకర్యాల నడుమ చిన్నారుల చదువులు**

ప్రజాశక్తి - కొమరాడ

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా చేసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాడు నేడు కార్యక్రమంలో భాగంగా చేస్తున్న పనులు మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, గిరిజన, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు నాడు నేడు మంజూరయ్యాయి. అయితే మొదటి విడతలో మండలంలో 28 పాఠశాలలకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించారు. అప్పట్లో నాడు నేడు పనుల బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకే అప్పగించడంతో ఆర్భాట ప్రచారాలకు పోయి నిధులను కనీసం పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా ఖర్చు చేశారు. ఈ 28 పాఠశాలలకు రూ.615.15 లక్షల నిధులు మంజూరు కాగా, ఇందులో సుమారు రూ.585.78 లక్షలు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పూర్తిచేశారు. కొంతమేరకు మొదటి విడత నాడు నేడు పనులు సక్రమంగా జరిగినప్పటికీ గిరిజన సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనుల్లో అవకతవకలు జరిగాయి. అవకతవకలతో పాటు చేసిన పనుల్లో కూడా నాణ్యతలోపించింది. దీంతో అప్పట్లో నిధులు పూర్తిస్థాయిలో దుర్వినియోగమైనట్లు సర్వత్రా చర్చ జరిగింది. అయినా నేటికీ బాధ్యులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

ఇక రెండో విడత నాడు నేడు పనులకు సంబంధించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అధికారులు, పాఠశాల విద్యా కమిటీ పర్యవేక్షణలో పనులు చేసేందుకు ఏర్పాటు చేశారు. గత ఏడాది నుంచి నాడు-నేడు రెండో విడత పనులు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపట్టారు. మండలంలోని కొమరాడ, గుణానుపురం, దళాయిపేట, మాదలింగి జిల్లా ఉన్నత పాఠశాలల్లోనూ, మార్కొండపుట్టి, గుణానుపురం, కోతుగుంప, కొట్టు, దళాయిపేట, పెదఖేర్జన, కొమరాడ, అంటివలస, పెదపెడుము ఎంపిపిఎస్ పాఠశాలలు, పశు రాంపురం, శివవరం, పుసువలస, నయ ప్రాథమిక పాఠశాలలతో పాటు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల (కొమరాడ), కెజిబివి (కొమరాడ)లో నాడు-నేడు పనులు చేసేందుకు రూ.640.76 లక్షల నిధులు కేటాయించారు. ఇప్పటి వరకు రూ.138.65 లక్షలు ఖర్చు అయినట్లు విద్యాశాఖ అధికారులు లెక్కలు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం ముందు నుంచే వేసవి సెలవులు పూర్తయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పనులు ఎక్కడా పూర్తి కాలేదు. మండల కేంద్రమైన కొమరాడలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో వందల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నప్పటికీ విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. మరో వైపు మరుగుదొడ్లు చేస్తున్న పనుల్లో కూడా నాణ్యత లేకపోయిందని స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కెజిబివి అదనపు భవన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. కనీసం గోడలు కూడా నిర్మించకపోవడంతో ఈ ఏడాది కూడా విద్యార్థులకు అవస్థలు తప్పడంలేదు. సరిపడా తరగతి గదుల్లేకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే విద్యను అభ్యసిస్తున్నారు. అలాగే ఉలిపిరి, పెద ఖర్జేల, కొమరాడ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఆర్‌ఓ ప్లాంట్లు వినియోగించకపోవడంతో మూలకు చేరాయి. ఇలా మండలంలో ప్రతి పాఠశాలలో అసంపూర్తిగా పనులు జరగడంతో ఈ విద్యా సంవత్సరం అసౌకర్యాల నడుమ కొనసాగే అవకాశం ఉందని, ఎప్పటికైనా అధికారులు స్పందించి నాడు నేడు పనులు వేగవంతం చేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిర్మాణ దశలో ఉన్న మరుగుదొడ్లు